GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM ✳ HYDERABAD ✳ BENGALURU
NAAC accredited with A+ Grade

**గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం**
**విశాఖపట్నం**

# దుబాయ్ పర్యటనకు జిఎస్ఐబి విద్యార్థి బృందం

అంతర్జాతీయ వాణిజ్యంలో కీలక పాత్ర వహిస్తున్న దుబాయ్ నౌకాశ్రయం, జబల్ అలీ ఫ్రీ జోన్, దుబాయ్ మల్టీ కమాడిటీస్ సెంటర్‌లను అధ్యయనం చేయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ వాణిజ్య విద్యా విభాగం (జిఎస్ఐబి) విద్యార్థి బృందం బుధవారం తేది: 14-03-2018 న విశాఖ నుంచి బయలు దేరింది. మొత్తం 110 మంది ఎంబిఎ విద్యార్థినీ విద్యార్థులతో కూడిన బృందం దుబాయ్‌లోని వాణిజ్య రంగ నిపుణులతో, పోర్ట్ అధికారులతో సమావేశమవుతుంది. విద్యార్థుల అధ్యయన యాత్రను జిఎస్ఐబి అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ ఆర్.వెంకటేశ్వర్లు జండా ఊపి ప్రారంభించారు. విద్యార్థుల సిలబస్‌లో భాగంగా అంతర్జాతీయ అధ్యయన యాత్రలను చేర్చామని ఇప్పటికే శ్రీలంక, సింగపూర్ తదితర దేశాలలో విద్యార్థులు అధ్యయనం చేశారని తెలిపారు. కాగా జిఎస్ఐబి ద్వారా ఎంబిఎ అంతర్జాతీయ వాణిజ్యం, లాగిస్టిక్స్ - సప్లై చైన్ మేనేజ్‌మెంట్, ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ కోర్సులను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

**తేది: 14-3-2018,** | **ఎన్.వి.నరసింహం**
**విశాఖపట్నం.** | **పత్రికా సంబంధాల అధికారి**

GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM ✻ HYDERABAD ✻ BENGALURU
NAAC accredited with A+ Grade

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం

**విశాఖపట్నం**

## రైతులో 'పరకాయ ప్రవేశం చేసినప్పుడే' టెక్నోఫార్మింగ్ విజయం

## గీతం కార్నివాల్ వర్క్‌షాప్‌లో ఆదర్శరైతు డాక్టర్ రెడ్డి

వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలంటే ముందుగా రైతులో పరకాయ ప్రవేశం చేయాలని వ్యవసాయం పట్ల వారికి గల అవగాహన, పంటల దిగుబడి, రాబడి, ఎరువుల వాడకం, నీటి లభ్యత, వ్యవసాయ రుణాలపై వారి ఆలోచనలను, ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని 'టెక్నోఫార్మింగ్' చేపట్టాలని హైదరాబాద్ ఐఐఐటీలో ప్రొఫెసర్ ఉద్యోగాన్ని వదలుకుని వ్యవసాయరంగంలో ప్రయోగాలు చేపడుతున్న డాక్టర్ శ్యామసుందర్ రెడ్డి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న జాతీయ స్థాయి సాంకేతిక యువజనోత్సవం 'గుసాక్ కార్నివాల్-2018' లో బుధవారం 'టెక్నోఫార్మింగ్' వర్క్‌షాప్‌లో ఆయన ప్రసంగించారు. తనను తాను మొక్కల వైద్యుడిగా పిలిపించుకోవడానికి ఇష్టపడే డాక్టర్ రెడ్డి తెలంగాణా జిల్లాలలో పది సంవత్సరాల కిందటే మొబైల్ ఫోన్‌ల ద్వారా వ్యవసాయ క్షేత్రాల నుంచి సమాచారాన్ని సేకరించి ఏ విధంగా విశ్లేషించింది వివరించారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో అయిదు ఎకరాలలో తాను నెలకొల్పిన 'సస్యశ్యామల కృషి వనం' ద్వారా చేసిన ప్రయోగాలను తెలియజేశారు.

భూసంరక్షణ, నీటి నిల్వలు, ఆర్గానిక్ ఫార్మింగ్ పై తాను నిర్వహించిన కోర్సులకు ఐటి రంగంలో పనిచేస్తున్న నిపుణులు ఆకర్షితులు కావడం ఆశ్చర్యపరిచిందన్నారు. ప్రస్తుతం రెండు వేల మంది ఐటి నిపుణులు 'ఐటి ఫార్మర్స్ గ్రూప్' గా ఏర్పడి ఖాళీ సమయంలో వ్యవసాయం చేయడం ద్వారా ప్రయోగాలు చేస్తున్నారని డాక్టర్ రెడ్డి వెల్లడించారు. తన దృష్టిలో అమెరికాకు వెళ్ళి చదవడం కంటే అనకాపల్లి వెళ్ళి మన రైతులకు సహాయపడే విధంగా విజ్ఞాన్ని పెంచుకోవడం అత్యుత్తమమైన మార్గమని భావిస్తున్నట్లు తెలిపారు.

**గీతం విద్యార్థులకు 'గూగుల్ క్రౌడ్ సోర్స్' అవకాశం**

ప్రఖ్యాత కంపెనీ గూగుల్ తాను చేపట్టిన 'గూగుల్ క్రౌడ్ సోర్స్' లో చేరాల్సిందిగా గీతం విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది. గూగుల్ భారతీయ వ్యవహారాల విభాగం (క్రౌడ్ సోర్స్) నిపుణుడు మహ్మద్ నవాజుద్దీన్ బుధవారం తేది: 14-03-2018 న జరిగిన 'గూగుల్ వర్క్‌షాప్' లో విజ్ఞప్తి చేశారు. దేశంలోని 55 విశ్వవిద్యాలయాల విద్యార్థులకు 'గూగుల్ క్రౌడ్ సోర్స్' లో భాగస్వామ్యులుగా చేరాలని కోరామని అందులో ఆంధ్రప్రదేశ్ నుంచి గీతం ఒకటని తెలిపారు.

(Contd... 2nd page)

'గూగుల్ క్రౌడ్ సోర్స్' సాంకేతిక అంశాలను ఆయన విద్యార్థులకు వివరించారు.

**విద్యాధికులు సినిమా రంగంలోకి రావడం పెరుగుతోంది: కోన వెంకట్**

తెలుగు చలన చిత్ర పరిశ్రమలోకి ఉన్నత విద్యను అభ్యసించిన వారు, సాఫ్ట్‌వేర్ రంగంలో పని చేస్తున్న వారు దర్శకులుగా, నటులుగా, రచయితలుగా ప్రవేశంచడం ఇటీవలి సంవత్సరాలలో పెరిగిందని ప్రముఖ సినీ రచయిత, నిర్మాత కోన వెంకట్ పేర్కొన్నారు. గీతం గుసాక్ కార్నివాల్ లో విద్యార్థుల ఫిల్మ్ ఫెస్టివల్‌ను ఆయన బుధవారం ప్రారంభించారు. ఉన్నత చదువులు చదివిన వారు సినీ రంగంలోకి ప్రవేశించడం వల్ల సాంకేతిక ప్రమాణాలు, నూతన ప్రయోగాలు సాధ్యపడతాయన్నారు. అయితే సినిమా రంగంలో గెలుపు, ఓటములను సమానంగా తీసుకురావాలని, వత్తిడులను అధిగమిస్తే విజయం వైపు ప్రయాణం సాగుతుందన్నారు.

**కార్నివాల్‌లో సింగపూర్ విద్యార్థుల సందడి:**

గుసాక్ కార్నివాల్ లో భాగంగా బాలయోగి కళాప్రాంగణంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. రాక్‌బాండ్ పేరిట విద్యార్థులు పాశ్చాత్య గీతాలతో పాటు పలు సినీ గీతాలతో ఆహూతులను హుషారు పరిచారు. సింగపూర్ అన్న పాలిటెక్నిక్ కు చెందిన విద్యార్థి బృందం ఉత్సవ వేదికపై గీతం విద్యార్థులతో కలిసి నృత్యాలు చేసింది. రెండు రోజుల పాటు జరిగిన సాంకేతిక ఉత్సవం ముగింపు సందర్భంగా వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, సహాయ డైరక్టర్ డాక్టర్ ఎన్‌విఎస్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

**తేది: 14-3-2018,** **ఎన్.వి.నరసింహం**

**విశాఖపట్నం.** **పత్రికా సంబంధాల అధికారి**